అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 04 జనవరి 2026 పేజీలు : 04

- రాయలసీమ ప్రాజెక్టులన్నింటిపై చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- 2వ హంద్రీనీవా కాలువ వెడల్పును 100 రోజుల్లో చేపట్టాం
- రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్..
- జయపురం గ్రామం వద్ద కంట్రోల్ రూమ్ నంబర్2ను పరిశీలించిన మంత్రి

మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తికి చర్యలు తీసుకుని

అనుకున్న అభివృద్ధి చేసి తీరుతాం

ప్రాజెక్టు వివరాలను తెలుసుకుంటున్న మంత్రి పయ్యావుల కేశవ్, మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

కూడేరు, జనవరి 3 ప్రభాతవార్త

మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తికి అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం కూడేరు మండలం జయపురం గ్రామం వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పేజ్2లో భాగంగా రూపొందించిన మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (కమ్యూనిటీ లిఫ్ట్ కమ్ డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్) పనులలో భాగంగా మధ్యలోనే ఆగిపోయిన కంట్రోల్ రూమ్ నంబర్2ను మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో 50 వేల ఎకరాలకు సంబంధించి మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును 2019లో చంద్రబాబు నాయుడు మంజూరు చేశారన్నారు. నాలుగు భాగాలుగా ఉన్న ఈ ప్రాజెక్టు పనులు శరవేగంగా ప్రారంభమయ్యాయని, కానీ, ఆ తర్వాత వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిలిపివేసిందన్నారు. గత ఏడేళ్లలో ఈ ప్రాజెక్టులో ఒక్క మీటర్ పైప్‌లైన్ కూడా వేయలేక పోయారని, ఇది ప్రజలపై కక్ష గట్టినట్టుగా చేసిన పని అని మంత్రి విమర్శించారు. దాదాపు 80 వేల కిలోమీటర్ల పొడవు కలిగిన డ్రిప్ పైపులు, కంట్రోల్ సిస్టమ్స్, ప్రైమరీ అండ్ సెకండరీ ఫిల్టర్ లను, సంబంధించిన అన్ని పరికరాలను అన్నీ ఆ రోజే ప్రభుత్వం కొనేసిందని, ప్రస్తుతం ఆ మెటీరియల్ అంతా వృధా అయిపోతోందన్నారు. భూమిలో వేసిన పైపుల నాణ్యతను పరీక్షించడానికి సిపేట్ (సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ)కి పంపామని, వారి నివేదిక ఆధారంగానే పనులు

మిగతా 2లో...

సమస్యలతో వాడి వేడిగా సాగిన

జడ్పీ సర్వసభ్య సమావేశం

- ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇద్దాం
- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ
- పలు అంశాలపై ఎంపితో వాగ్వివాదం చేసిన ఎమ్మెల్సీ, జడ్పిటిసిలు
- సమావేశానికి హాజరు కాని ఏ ఒక్క ఎమ్మెల్యేలు

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జనవరి 3 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం వాడి వేడిగా జరిగింది. పలు అంశాలపై అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన జిల్లా సర్వ సభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సర్వ సభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, హిందూపురం ఎంపి బికె పార్థసారథి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, రాంభూపాల్, సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎజెండాలోని పలు అంశాల చర్చకు జడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ, వైద్య ఆరోగ్యశాఖ ఆర్డిటి ఎఫ్‌సిఆర్‌ఎ రెన్యూవల్, వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా, విద్య, వైద్యం, అంశాలపై సుదీర్ఘంగా చర్చించగా ఆ అంశాలపై ఎంపి పార్థసారథితో వైసిపికి చెందిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జడ్పిటిసిలు చర్చ సందర్భంగా వాగ్వివాదాలు చోటు చేసుకున్నాయి. గ్రామీణాభివృద్ధి అంశం చర్చకు రాగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఒక్క కొత్త పెన్షన్‌కూడా మంజూరు కాలేదని, పలువురు జడ్పిటిసిలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ దశలో ఎంపి పార్థసారథి జోక్యం చేసుకుని గత వైసిపి పాలనలో అనర్హులకు పింఛన్లు ఇచ్చారని, వాటిపై సమగ్ర విచారణ చేయించి అనర్హులను తొలగించి కొత్త పింఛన్లు ఇస్తామని పేర్కొన్నారు. అయితే దీనిపై జడ్పిటిసిలు స్పందిస్తూ

ఎంపి, ఎమ్మెల్సీ మధ్య వాగ్వివాదం

పింఛన్లు మంజూరు చేసింది, ప్రభుత్వ వైద్యులే కదా వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. కలెక్టర్ ఆనంద్ స్పందిస్తూ జిల్లాలో 8వేల మందికిపైగా నూతనంగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని తొలగించిన పింఛన్లపై అభ్యంతరాలు ఉంటే పున:విచారణ జరిపిస్తామని హామీ ఇవ్వడంతో చర్చ సర్దు మనిగింది. అనంతరం జిల్లాకు వర ప్రసాది అయిన ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ చేయించాలని పలువురు జడ్పిటిసిలు ప్రస్తావించగా ఇప్పటికే రెన్యూవల్ చేయించామని ఎంపి పార్థసారథి పేర్కొనగా జడ్పిటిసిలు అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం మాటలకే కూటమి నేతలు పరిమితం అవుతున్నారని, ఇంత వరకు రెన్యూవల్ కాలేదని ఎంపితో వాగ్వివాదం చేశారు. అదే విధంగా గ్రామీణ నీటి సరఫరా అందించే జల జీవన్ మిషన్

మిగతా 2 లో...

మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

రైతులకు పాసు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కనగానపల్లి జనవరి 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముత్తువకుంట్ల గ్రామంలో శనివారం మీ భూమి మీ హక్కు కార్యక్రమాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ధర్మవరం ఆర్డీఓ మహేష్, రెవెన్యూ అధికారులు తో కలిసి ఆమె రాజముద్ర ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందజేశారు. ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ పాసు పుస్తకాలు కొందరికే ఇస్తున్నారన్న అపోహలు వద్దన్నారు. ఇప్పటికే సింగల్ ఎల్.పి.ఎం గా ఉన్న వాటిపై సర్వే చేయించి పాస్ బుక్కులు ఇస్తున్నామన్నారు. ఇంటి వద్దకే వచ్చి.. మీకు వీటిని అందిస్తారన్నారు. అయితే జాయింట్ ఎల్.పి.ఎం. లో ఉన్న వాటి విషయంలో రైతులు పరస్పర అంగీకారానికి రావాలని సూచించారు. కుటుంబంలో వాటికి భాగ పరిష్కారాలు చేసుకుంటే.. వారి పేర్ల మీద పాసుపుస్తకాలు అందజేస్తామన్నారు. 10లక్షల లోపు విలువ ఉన్న వాటికి 100రూపాయలతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. 10లక్షల రూపాయలకు పైగా ఉన్న భూములకు వెయ్యి రూపాయలు కడితే చాలన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించి.. పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇందులో డిజిటల్ వెరిఫికేషన్ కోసం క్యూఆర్ కోడ్‌లు ఉంటాయన్నారు. ఆధార్‌ను ఉపయోగించి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో భూమి వివరాలను తెలుసుకోవచ్చన్నారు. అయితే ఇంకా చాలా చోట్ల జాయింట్ ఎల్.పి.ఎం. లు ఉండటం వలన పాసుపుస్తకాలు రాలేదన్నారు. ఇలాంటి భూముల విషయంలో పంతానికి పోవద్దన్నారు. కేవలం నాలుగైదు సెంట్లు మాత్రమే తేడా ఉంటుందని.. దాని కోసం కోర్టులకు వెళ్లి ఏళ్ల తరబడి సమస్యలు పెంచుకోకుండా పరిష్కరించుకుంటే విధంగా చూడాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జీవి ప్రసాద్ ఎంపీడీవో అనిల్ కుమార్ టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, ఆర్ఐ సరళ, విఆర్ఓ యస్. శ్వేత మండల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నాన్ జ్యూడీషియల్ స్టాంపుల కొరతతో ఇబ్బందులు..!

-2 నెలలుగా సరఫరా కాని 50, 100 రూపాయల స్టాంపులు -అందుబాటులో కేవలం 10, 20 రూపాయల స్టాంపులు

-రిజిస్ట్రేషన్లు, అగ్రిమెంట్లు తదితరాలకు తప్పని ఇబ్బందులు -స్టాంపుల కొరత కారణంగా ఆగిపోతున్న అనేక రిజిస్ట్రేషన్లు

ఉరవకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త

నాన్ జ్యూడీషియల్ స్టాంపుల కొరత ఇబ్బందులు పెడుతోంది. క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్లు, అగ్రిమెంట్లకు కీలకమైన 50, 100 రూపాయల స్టాంపుల సరఫరా సబ్ రిజి స్ట్రార్ కార్యాలయాలకు దాదాపు రెండు నెలల కాలంగా నిలిచిపోయినట్లు తెలుస్తోంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కేవలం 10, 20 రూపాయల స్టాంపులు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు సమాచారం. దీంతో ఆస్తుల రిజిస్ట్రేషన్లు, అగ్రిమెంట్లు, అఫిడవిట్‌లు వంటివి వాయిదా పడుతున్నాయి. స్టాంపుల కొరతను కొందరు అడ్డుపెట్టుకొని తమవద్ద నిలువ చేసుకున్న 50, 100 రూపాయల స్టాంపులను అధిక ధరలకు విక్రయించుకొని సొమ్ము చేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ-స్టాంపింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడంతో నాన్ జ్యూడీషియల్ స్టాంపుల సరఫరా తగ్గినట్లు తెలుస్తోంది. నాసిక్ ముద్రణాలయం నుండి స్టాంపుల సరఫరాలో ఆలస్యం జరుగుతోందని సమాచారం. ప్రజలకు అధికంగా ఉపయోగపడే స్టాంపులను కొందరు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయించుకొంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఫలితంగా స్థిరాస్తుల కొనగోలు అగ్రిమెంట్లు, అద్దె అగ్రిమెంట్లు పవర్ ఆఫ్ అటార్నీలు, అఫిడవిట్‌లు, వివిధ ధ్రువీకరణ పత్రాలు వంటి వాటికి స్టాంపులు దొరకక ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లను వాయిదా వేసుకోవాల్సి వస్తోంది. పాత విధానంలోనే నాన్ జ్యూడీషియల్ స్టాంపుల అమ్మకాలను ప్రభుత్వం ప్రారంభించి ప్రజల అవసరం మేరకు స్టాంపులను సరఫరా చేయాల్సి ఉంది.

రాయదుర్గంలో ప్రజాస్వామ్యం ఖూనీ

- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు ప్రజాస్వామ్యంపై గౌరవం లేదు - ఎమ్మెల్యే ఆదేశాలతోనే మాపై దాడి
- ఇలాంటి వారికి భయపడే ప్రసక్తే లేదు - నేడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం - మాజీ ఎమ్మెల్యే వైసీపీ ఇన్చార్జ్ మెట్టు గోవింద్ రెడ్డి

రాయదుర్గం, జనవరి 3 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం లో ప్రజాస్వామ్యాన్ని కూని చేశారని బొమ్మనహాళ్‌లో మాపై జరిగిన దాడి వెనుక ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసుల హస్తముందని సౌమ్యుడు అని చెప్పుకునే కాల్వ శ్రీనివాసులు నిజ స్వరూపం బయటపడిందని వైసిపి రాయదుర్గం ఇన్చార్జి మెట్టు గోవింద్ రెడ్డి ఆరోపించారు. శనివారం సాయంకాలం రాయదుర్గం పట్టణంలో ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మధ్యాహ్నం బొమ్మనహాళ్ ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన దాడిని ఆయన మీడియాకు వివరించారు ఈనెల ఐదున బొమ్మనహాళ్ ఎంపీపీ ఎన్నికలు జరుగుతున్నందున అనేక్చర్ వన్ టూ పేపర్లు ఇచ్చేందుకు ఎంపీడీవో ఆఫీస్ కు వెళ్లనని ఎంపీడీవోకు అందించి వెనక తిరిగి వస్తూ ఉంటే తెలుగుదేశం నాయకులు కొత్తపల్లి తిమ్మరాజు కొత్తపల్లి మల్లికార్జున నారాయణస్వామి రవి నాతోపాటు మా వైసీపీ కార్యకర్తలపై దాడి చేశారని ఈ విషయాన్ని తేలిగ్గా వదలబోమని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేస్తామన్నారు భువన హాల్లో తెలుగుదేశం జాగీర్ కాదన్నారు బొమ్మనహాల దాటి రాగలవా అంటూ హెచ్చరించారు బొమ్మనహాళ్లి మండలంలో మాకు బలం ఉంది దాన్ని ప్రజాస్వామ్యంగా ఎదుర్కోవాలన్నారు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్నికల నిర్వహిస్తే ప్రజాస్వామ్యం కూని చేసినట్లేనని ఆయన మండిపడ్డారు. ఎంపీపీ పద్మా చంద్రశేఖర్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన ఎంపీపీ సీట్లు భర్తీ చేసేందుకు ఈనెల ఐదున ఎన్నికలు జరుగుతున్నాయని ఎందుకోసమే బొమ్మనహాళ్ మండలంలో రాజకీయ వేడి రాసుకుంది ప్రస్తుతం వైసీపీ బొమ్మనహాళ్ మండలంలో 11 మంది ఎంపీటీసీలు ఉండగా తెలుగుదేశం కు 5 మంది ఉన్నారు ఎంపీపీ సీట్లు ఎలాగైనా కైవాసం చేసుకోవాలని తెలుగుదేశం నాయకులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు దీన్ని అడ్డుకోవడానికి మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో బొమ్మనహాళ్ మండలం ఎంపీటీసీలను రహస్య ప్రదేశాలకు తరలించారు.

మీడియాతో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

ఈనెల 5న రెవిన్యూ డివిజన్ కేంద్రాలలో "రెవెన్యూ క్లినిక్స్"

జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, జనవరి 03, ప్రభాతవార్త ప్రతినిధి

ఈనెల 5న సోమవారం జిల్లా నందలి అన్ని రెవిన్యూ డివిజన్ ప్రధాన కేంద్రాలలో "రెవెన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి, భూమి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ శనివారం నిర్వహించిన టెలికాన్ఫెరెన్స్ ద్వారా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పుట్టపర్తి, కదిరి, మడకశిర, ధర్మవరం, పెనుగొండ డివిజన్ కేంద్రాలలో ఆయా ఆర్డీఓల ఆధ్వర్యంలో రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. ఇందులో సంబంధిత తాసిల్దార్లు, రెవిన్యూ సిబ్బంది అందరూ సంబంధిత రికార్డులతో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూములు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే వివిధ భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.

వేడెక్కిన బళ్లారి రాజకీయాలు

అల్లర్లకు ఎస్పీ సస్పెన్షన్ తప్పు

- శ్రీరాములు

ద్వేషపూరిత ప్రసంగ చట్టం కింద నర భరత్‌ను అరెస్టు చేయాలని డిమాండ్.

గురువారం బళ్లారి నగరంలో జరిగిన బ్యానర్ అల్లర్లకు సంబంధించి జిల్లా కొత్త ఎస్పీ పవన్ నేజూర్‌ను సస్పెండ్ చేయడం తప్పు అన్నారు, ఈ కేసులో నగర డిఎస్పీ చంద్రకాంత్ నంద రెడ్డి నిర్లక్ష్యం వహించినందున ఆయనను సస్పెండ్ చేయాలని మాజీ మంత్రి బి శ్రీరాములు డిమాండ్ చేశారు. నగరంలోని జనార్దన్ రెడ్డి నివాసంలో ఈరోజు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి, మూడు గంటలు మాత్రమే బాధ్యతలు స్వీకరించినందున విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు ఎస్పీని సస్పెండ్ చేయడం సరికాదని అన్నారు. అయితే, అప్పుడు నగర డిఎస్పీ చంద్రకాంత్ నంద రెడ్డి ఏం చేస్తున్నారు? మా ఇంటికి జనం రాకుండా ఆయన ఎందుకు ఆపలేదు? ఆ యువకుడి మరణానికి డిఎస్పీ నే బాధితుడుగా చేయాలి. ఆయన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని ఉంటే, అమాయకుల ప్రాణాలు పోయేవి కావు. అందుకు హోంమంత్రి పరమేశ్వర వెంటనే నగర డిఎస్పీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తరువాత మాట్లాడిన బి. శ్రీరాములు, రిపబ్లిక్ అంటే బళ్లారి కాదు, రిపబ్లిక్ కాంగ్రెస్ అని, వాల్మీకి అంశంపై రాజకీయాలు చేయబోతోందని అన్నారు. వాల్మీకి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అవినీతి ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఇందులో మీరు నాగేంద్ర మంత్రి పదవిని తీసుకున్నారు. ఈ ఘటనలో ఎమ్మెల్యే నార భరత్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? అరెస్టు చేయకపోతే బళ్లారి నుంచి బెంగళూరుకు నడుచుకుంటూ నిరసన తెలుపుతానని ఆయన అన్నారు. జనార్ధన్ రెడ్డికి మరిన్ని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

కాల్పుల ఘటనకు భరత్ రెడ్డి క్షమాపణలు చెప్పారు

జనవరి 01న వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి జరిగిన కాల్పుల ఘటనలో ఎవరు తప్పు చేసినా స్థానిక ఎమ్మెల్యేగా నేను క్షమాపణలు చెబుతానని నగర ఎమ్మెల్యే భరత్ రెడ్డి అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ, ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని, దర్యాప్తు తర్వాత నిజం బయటపడుతుందని, నిజం మన వైపు ఉందని అన్నారు. బళ్లారి ప్రజలు శాంతిప్రియులని, కానీ గురువారం జరిగిన సంఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిని ఎవరు ప్రేరేపించారో ప్రజలకు తెలిసినప్పటికీ, నేను క్షమాపణలు కోరుతున్నానని ఆయన అన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే భరత్

నివురుగప్పిన నిప్పులా బళ్లారి నగరం

- బళ్లారి జిల్లా ఎస్పీ సస్పెన్షన్ పై వివాదం
- విధుల్లో చేరిన 7 గంటల్లోనే ఎలా సస్పెండ్ చేస్తారని బిజెపి నేతలు ఆగ్రహం
- బళ్లారి ఘటనపై సత్యశోధన కమిటీ పరిశీలన
- బాధిత కుటుంబానికి 25 లక్షలు సహాయం కాంగ్రెస్ ముఖ్యులు
- వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమం వాయిదా
- బళ్లారి ఘటనపై బళ్లారి నుంచి బెంగళూరుకు పాదయాత్ర చేస్తానన్న శ్రీరాములు, గాలి జనార్ధన్ రెడ్డి

అనంతపురం, జనవరి 3, (ప్రభాతవార్త బ్యూరో)

కర్ణాటక రాష్ట్రం లోని బళ్లారి జిల్లా కేంద్రమైన బళ్లారి నగరంలో అధిపత్య పోరులో భాగంగా బిజెపి, కాంగ్రెస్ వర్గాల మధ్య బ్యానర్ల ఏర్పాటు విషయంలో మొదలైన గొడవ కాల్పులు వరకు దారి తీసిన విషయం తెలిసిందే. బ్యానర్ తొలగించారని కారణంతో రెండు వర్గాలు రాళ్లు, కర్రలు, బీరు బాటిల్స్ తో దాడులు , ప్రతి దాడులు చేసుకోవడంతోపాటు కాల్పులు కూడా చేసుకున్నారు. ఈ సంఘటనలో కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ రెడ్డి చనిపోవడం, రెండు వర్గాలకు చెందిన పలువురు కార్యకర్తలు, అధికారులు గాయపడ్డారు. ఈ సంఘటనపై కర్ణాటక ప్రభుత్వం సీరియస్ అయి బళ్లారి ఎస్పీ పవన్ నెజ్జర్ ను సస్పెండ్ చేసింది.. అయితే ఎస్పీ సస్పెన్షన్ను కూడా అక్కడ ప్రతిపక్షంలో ఉన్న బిజెపి తప్పుపడుతోంది. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పవన్ కనీసం ఒకరోజు కూడా గడవలేదని, ఈ పరిస్థితుల్లో ఎస్పీని ఎలా సస్పెండ్ చేస్తారని, కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించిన బళ్లారి డీఎస్పీ నందన్ రెడ్డిని సస్పెండ్ చేయాలని బిజెపి పట్టుబడుతోంది.. ఇదిలా ఉండగా బళ్లారి నగరంలో బ్యానర్ల ఏర్పాటు సందర్భంగా జరిగిన గొడవలపై కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు మందితో సత్యశోధన కమిటీని నియమించింది. ఆ కమిటీ సభ్యులు శనివారం బళ్లారిలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు . ఇందులో భాగంగా కర్ణాటక మంత్రి జహీర్ అహ్మద్, ఎమ్మెల్యేలు భరత్ రెడ్డి, నాగేంద్ర తదితరులు వచ్చి బాధిత కుటుంబానికి 25 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే సమయంలో శనివారం (జనవరి 3) బళ్లారి నగరంలో ఏర్పాటు చేయాల్సిన వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమం ను గొడవల కారణంగా కాంగ్రెస్ జిల్లా నేతలు వాయిదా వేశారు. అదే సమయంలో బళ్లారి నగరం ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన బ్యానర్లు కూడా బళ్లారి కార్పొరేషన్ అధికారులు శనివారం తొలగించారు. బళ్లారి నగరంలోని ప్రధాన వీధుల్లోనూ, నేతల ఇళ్ల వద్ద పోలీస్ బందోబస్తు కొనసాగుతోంది. నివురు కప్పిన నిప్పులా బళ్లారి నగరం ఉంది.. శనివారం రోజు అధికార కాంగ్రెస్ నేతలు, ప్రతిపక్ష బిజెపి నేతలు పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహించారు.. మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి ప్రత్యేకంగా బళ్లారి ఎమ్మెల్యే భరత్ రెడ్డి , మరి కొంతమంది పై పోలీసులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది..

బ్యానర్ అల్లర్లకు సంబంధించి భరత్ రెడ్డితో సహా 23 మందిపై జనార్దన్ రెడ్డి ఫిర్యాదు

మాట్లాడుతున్న జనార్దన్‌రెడ్డి

జనవరి 01న బళ్లారి నగరంలోని తన నివాసం సమీపంలో జరిగిన బ్యానర్ అల్లర్లు, కాల్పుల సంఘటనపై గంగావతి ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నగర్ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి, ఆయన సన్నిహితులు చనల శేఖర్, సతీష్ రెడ్డి సహా 23 మందిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. హవాంభావికి చెందిన లోకేష్ హనుమంత్, రత్నబాబు, మించు సీన, బైలూర్ శ్రీనివాస్, హనుమంతరెడ్డి అలియాస్ పులక్ రెడ్డి, విష్ణు, అవర్ ప్రసాద్, బోయ పాటి, అమలి చౌడప్ప, బాలరాజు, శ్రీరామపురం కాలనీ, శశి, ఖాదర్, మిల్లర్ పేట్ రాము, ప్రదీప్, రాజు, సీన, థియేటర్ శివ, శంబోకి, గన్ మాన్ సతీష్ రెడ్డి మరియు ఇతరులపై ఫిర్యాదు చేశారు. వారు నన్ను చంపడానికి కుట్ర పన్నారు మరియు బ్యానర్ పెట్టే నెపంతో నా ఇంటి దగ్గర నాపై కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో నా ప్రాణాలను కాపాడుకోవడం నా అదృష్టం, కానీ అక్కడే ఉన్న మా కార్యకర్తలకు అగు ముఖండలకు హాని కలిగించిన వారిపై నేను ఫిర్యాదు చేశాను మరియు నాకు మరింత భద్రత అవసరం కావాలని తెలియజేశారు.

మాజీ ఎమ్మెల్యే వైసీపీ ఇన్చార్జ్ మెట్టు గోవింద్ రెడ్డి పై తెదేపా నాయకులు దాడి

రాయదుర్గం జనవరి 3 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే రాయదుర్గం వైసీపి ఇంచార్జ్ మెట్టు గోవింద్ రెడ్డి పై శనివారం మధ్యాహ్నం రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి తిమ్మరాజు కొత్తపల్లి మల్లికార్జున ముల్లంగి నారాయణస్వామి రవి తదితరులు దాడి చేసినట్లు ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు ఈనెల ఐదున బొమ్మనహాల మండలం ఎంపీపీ ఎన్నికలు జరగనున్నాయి బొమ్మనుహాల మండలంలో 16 ఎంపీటీసీలకు గాను 11 ఎంపీటీసీలు వైసిపి కి చెందినవారుగా ఉన్నారు ఐదు మంది టీడీపీ ఎంపీటీసీలు ఉన్నారు గతంలో ఉన్న పద్మ రాజశేఖర్ రెడ్డి రాజీనామాతో ఎంపీపీ ఎన్నిక అనివార్యమైంది దీంతో ఎన్నికల కమిషనర్ ఈనెల ఐదున ఎంపీపీ ఎన్నిక నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది ఈ సందర్భంగా వైసీపీ ఇన్చార్జ్ మెట్టు గోవింద్ రెడ్డి తన అనుచరులతో బొమ్మనహాల మండలం ఎంపీడీవో కార్యాలయంకు అనేజ్జర్ వన్ టు ఫారాలు ఇచ్చేందుకు వెళ్లారు ఫారాలు అందించి తిరిగి వెనక్కి వస్తున్న సమయంలో తెలుగుదేశం నాయకులు ఆయనపై దాడి చేసినట్లు తెలుస్తోంది ఈ విషయమై ఆయన జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు

రాజ ముద్రతో పట్టా దార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన తహసీల్దార్ సుమతి

బ్రహ్మ సముద్రం జనవరి 3 ప్రభాతవార్త

పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని చెలిమే పల్లి గ్రామ సచివాలయం నందు కూటమిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినరీ సర్వే పూర్తయిన గ్రామాలయందు పట్టాదారుపాసు పుస్తకాలపంపిణీ కార్యక్రమమము ను చేపట్టడం జరిగింది ఇందులోన్నగంగా ఈ దినం తహసీల్దార్ సుమతి ఆధ్వర్యంలో రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్య క్రమంలో మాజీ కన్వీనర్ మార్కెట్ యార్డ్ చైర్మన్,విరూపాక్షీ రెడ్డి,ఆర్ ఐ నాగిరెడ్డి,వి అర్ ఓ లక్ష్మన్న,డీలర్,నరసింహులు,రైతులు పాల్గొన్నారు.

రబి పంటలు వేసిన రైతులు ఈక్రాఫ్ నమోదు చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి వాసుకి రాణి

శెట్టూరు, డిసెంబర్ 03 ప్రభాతవార్త

మండల వ్యవసాయ అధికారి వాసుకిరాణి

రభీపంటలను సాగుచేసిన ప్రతీరైతు తప్పని సరిగా ఈపంటలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వాసుకీరాణి తెలిపారు.మండల పరిదిలో ఉన్న ఆయాగ్రామాల రైతులు శీతాకాలంలో (రభీ)లో సాగుచేసుకొన్న ప్రతీ రైతు తమ తమ ఆర్బికే కేంద్రాలవద్దకువెళ్లి పంటనమోదు చేసుకొన్నట్లైతే ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వ నష్టపరిహారం అందుతుందని అలాగే రైతు గుర్తింపు సంఖ్యను ఇంకా నమోదు పొందని రైతులు ఎవరైనా ఉన్నట్లయితే వెంటనే చేయించుకోవాలని ప్రభుత్వం రైతులకు అందించే పియంకిసాన్,అన్నదాత సుకీభవ,విడతలు కూడా రైతు గుర్తింపు నమోదు సంఖ్య ద్వారానే అందించ బడునని ఆమె తెలిపారు.

క్రీడాకారులకు ఆత్మీయ ప్రోత్సాహం

డి.హిరెహాళ్ జనవరి 2 ప్రభాతవార్త

క్రికెట్ పోటీలకు టాస్ ఎగరేస్తున్న ఎంపీటీసీ

క్రికెట్ ఆటను తిలకిస్తున్న సర్పంచ్ తదితరులు

రాజకీయాల కతీతంగా ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు క్రీడాకారులకు ఆత్మీయ ప్రోత్సాహం అందిస్తూ అందరూ చేయిచేయికలిపి ప్రోత్సహించారు. శనివారండి.హిరెహాళ్ మండలం సోమలాపురంగ్రామంలో సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీమొండి మల్లికార్జున క్రీడాకారుల ఆహ్వానం మేరకు సీనియర్ క్రికెటర్ల బృందం, గ్రామ పెద్దలు, ప్రజలతో కలిసి క్రీడాకారులకు తమ సహకారం అందించారు. ప్రతిఏటా ఆనవాయితీగా సంక్రాంతిపండుగ సందర్భంగా ఆగ్రామ యువకులు నిర్వహించే క్రికెట్ పోటీల ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని మీ క్రీడా స్ఫూర్తికి తమవంతు చేయుతున్న అందిస్తామంటూ అండగానిలిచారు. సోమలాపురం, చెర్లోపల్లి క్రికెట్ బృందాల మధ్య జరుగుతున్న ఆటకు ముందుగా ఎంపీటీసీ సర్పంచు తో కలసి టాస్ ఎగరవేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపీటీసీ లు మాట్లాడుతు క్రికెట్ క్రీడతో పరువు గ్రామాల మధ్య, క్రికెట్‌బృందాల యువకుల మధ్య అవినాభావ సంబంధాలు ఏర్పడతాయని భవిష్యత్తులో ఈఐక్యతయువకులు అన్నిరంగాలందు అభివృద్ధికి తోడ్పడుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. క్రీడాకారుల మధ్య క్రీడాప్రాముఖ్యత, ప్రామాణికం,స్నేహసంబంధాలు మెరుగుపడాలని క్రీడాకారులు తమవ్యక్తిగత అభిప్రాయాలను ఆటలపైచూపకుండా తమ ఔన్నత్యాన్ని చాటుకోవాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ఇరుజట్ల మధ్య జరిగిన క్రికెట్‌టోర్నమెంటును వారుతిలకించారు. ఈకార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడుఅంగడిరాజశేఖర్, గ్రామయువకులు భీమలింగ,శంకర్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయంలో మహాపడిపూ జమహోత్సవం

కనేకల్లు జనవరి 03 ప్రభాతవార్త

పడిపూజ నిర్వహిస్తున్న రాపా ఫ్యామిలీ

మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు మహాపడిపూజ మహోత్సవం రాపాప్రకాష్ అభిలాష్ ఆలయ కమిటీ గురుస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయం అంత వివిధ అలంకారంతో అలంకరించి పుష్పాలంకరణ ప్రత్యేకంగా భక్తులను ఆకర్షించింది 18 మెట్లనో ప్రత్యేకంగా అలంకరించి శ్రీ అయ్యప్ప స్వామి వారికి నెయ్యి అభిషేకం పంచామృత అభిషేకం మంత్రపుష్పం మహా మంగళ హారతి నిర్వహించారు. 18 మెట్ల ను అలంకరించి ఒక్కో మెట్టని పడి పాటతో వెలిగించి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ గురు స్వాములు తిమ్మప్ప చిక్కన్న నాగప్పా ప్రకాష్ నీ ఆలయ కమిటీవారు సన్మానించారు. అలాగే కమిటీఅధ్యక్షులు నాగభూషణం సుబ్రహ్మణ్యం శేఖర్ రెడ్డి సుధాకర్ శివయ్యనీ సన్మానించారు. అనంతరం తీర్థ ప్రసాదం శక్తి నీ రాపా అభిషేక్ శక్తి తీర్థ ప్రసాదం అందించారు. క. ఈ కార్యక్రమంలో హోటల్ శివ సాయి శరణ్ ఏకాంబర ప్రసాద్ శాంత వీర వందలాదిమంది అయ్యప్ప భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

గోమాత సకల దేవతల నిలయం

హిందూపురం టౌన్ జనవరి 03 ప్రభాతవార్త

గోమాతకు పూజ చేస్తున్న దృశ్యం

గోమాత సకల దేవతల నిలయమని సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి అధ్యక్షుడు రవికుమార్ అన్నారు. శనివారం హిందూపురం పట్టణంలోని అనంత పద్మనాభ స్వామి ఆలయ కాంప్లెక్స్లో సద్గురు శ్రీయోగి నారాయణ సేవాసమితి ఆధ్వర్యంలో గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గోమాతను పూజించడంవల్ల సకలదేవతలను పూజించినభాగ్యం కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి మోహన్, నాగరాజు, పార్థసారథి, రామాంజనేయులు, వెంకటేష్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

ఈథర్‌వింగ్ ఏరోస్పేస్ సీ-ఈఓ కలెక్టర్ ఆనంద్‌తో భేటీ

ఉన్నత స్థాయిలో కనేకల్ వాసి పల్లెటు ప్లానెట్" కార్యక్రమం, సంస్థ విస్తరణపై చర్చ

కనేకల్ జనవరి 03 ప్రభాతవార్త

కలెక్టర్‌తో భేటీ అయినా కనేకల్‌కు చెందిన సర్మాస్ వలి

ఈథర్‌వింగ్ ఏరోస్పేస్ సంస్థ వ్యవస్థాపకులు సీఈఓ కనేకల్లోకి చెందిన మనేగర్ సర్మాస్ వలి శనివారం అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, నీ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో ఈథర్‌వింగ్ ఏరోస్పేస్ కార్యకలాపాల విస్తరణతో పాటు పల్లె టు ప్లానెట్ గ్రామీణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం అమలుపై ఈ భేటీలో సమగ్రంగా చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విస్తార విద్యానిధి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్నట్లు మనేగర్ సర్మాస్ వలి వివరించారు. సమావేశంలో అనంతపురం జిల్లాలో ఆధునిక సాంకేతికత ఆధారిత శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం, పరిశ్రమలతో అనుసంధానమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం, అలాగే విద్యార్థులు మరియు యువతకు దీర్ఘకాలిక ఉపాధి అవకాశాలు కల్పించే విధానాలపై చర్చ జరిగింది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక రంగాలతో అనుసంధానించడమే పల్లె టు ప్లానెట్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని సర్మాస్ వలి పేర్కొన్నారు.ఈ సందర్భంగా, కనేకల్ మండలం, అనంతపురం జిల్లాకు చెందిన యువ పారిశ్రామికవేత్త అయిన మనేగర్ సర్మాస్ వాలి స్వస్థలంలో విద్యనభ్యసించి, సాంకేతిక రంగంలో సంస్థను స్థాపించి, తిరిగి తన జిల్లాలో విద్య మరియు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా ముందుకు రావడం అభినందనీయమని జిల్లాకలెక్టర్ ఓ.ఆనంద్అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు జిల్లా యువతకు నూతన అవకాశాలు కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల అనుసంధానం మరియు ఉపాధి సృష్టికి సంబంధించిన కార్యక్రమాలపై జిల్లా పరిపాలన సానుకూలంగా ఉందని సమావేశంలో పేర్కొనబడింది. విస్తార విద్యానిధి ట్రస్ట్ ద్వారా అమలవుతున్న"పల్లె టు ప్లానెట్" కార్యక్రమం గ్రామీణ యువతను సాంకేతిక రంగాలకు దగ్గర చేసే కీలక వేదికగా మారే అవకాశముందని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.ఈ భేటీ అనంతపురం జిల్లాను సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు పరిశ్రమల అనుసంధానానికి కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.

కడుపునొప్పి తాళలేక వివాహిత మృతి

బెలుగుప్ప, జనవరి 3 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో గంగవరం గ్రామంలో శనివారం షేక్ సబిన (41) కడుపునొప్పి తాళలేక ఇంటిలో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతిచెందిందని అతని అన్న ఖలందర్ పోలీసులకు తెలిపారు. రెండు రోజుల క్రితం కడుపునొప్పి, గ్యాస్ ట్రబుల్ ఎక్కువవడం వల్ల నొప్పిని భరించలేక బవన్మరణానికి పాల్పడిందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని హెడ్ కానిస్టేబుల్ శివశంకర్‌నాయక్ తెలిపారు.

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సమానత్వం కోసం పోరాడుతాం

వ్యవసాయ మహిళా కార్మిక సంఘం

కొత్తచెరువు జనవరి 3 ప్రభాతవార్త

సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్మిక సంఘ నేతలు

కొత్తచెరువు మండల పరిధిలోని మామిళ్ళ కుంట క్రాస్ నందు వ్యవసాయ మహిళా కార్మిక సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే. జయంతి ని నిర్వహించడం జరిగింది. ముందుగా ఆమె చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో మహిళలకు కూడా చదువు ఉండాలి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయలుగా ఎదగడం నేటి మహిళల అభివృద్ధికి గర్వకారణం అని కొనియాడారు. ప్రతి ఆడబిడ్డ చదువుకోవాలని పోరాడిన మహా తల్లి సావిత్రీ బాయి పూలే అని గుర్తు చేశారు. కష్టంలో ఉన్న ప్రతి ఒక్కరిని కులమత బేధాలు లేకుండా ఆదుకున్న అమ్మ అని ప్రశంసించారు. నేటి సమాజంలో కూడా మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఉద్యోగ నియామకాలు పని ప్రదేశాలు వేతనాలు తదితర వాటిల్లో నేటికీ మహిళల పట్ల వివక్ష కొనసాగుతున్నది , సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా మహిళల మీద జరుగుతున్న వివక్ష , అంటరానితనం నిర్మూలన కోసం మహిళల ఐక్యంగా సంఘ చైతన్యం పోరాటంతో పాటు చదువే శాశ్వత పరిష్కారం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యాకాసం మహిళ నాయకురాలు కురుబ రమాదేవి, స్థానిక మహిళలు గౌరమ్మ, భాగ్యమ్మ, రమ్య, నవ్య, సుకన్య, మనీ, మల్లమ్మ, తిరుపాలమ్మ, అఖిల, సాయి గీత, హేమలత, చిన్న నాగమ్మ, పోతక్క తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటు

గుత్తి, జనవరి 3 ప్రభాతవార్త

నూతన కార్యవర్గం ఏర్పాటు అయిన దృశ్యం

గుత్తి ట్రాన్స్‌కో విద్యుత్ డివిజన్ ఎస్‌సి, ఎస్‌టి విద్యుత్ ఉద్యోగుల నూతన కార్యవర్గం శనివారం ఏర్పాటు చేశారు. స్థానిక వసుధ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర కార్యదర్శి మస్తానయ్య, రీజనల్ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడిగా సుధాకర్, కార్యదర్శిగా తిప్పరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్ష్మీనారాయణ, జాయింట్ సెక్రటరీగా నగదాని కృష్ణప్రసాద్ తదితరులతో కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఐ ఆంజనేయులుకు స్పెషల్ అవార్డు ఇయర్ ఆఫ్ ద బెస్ట్ ఇన్ స్పెక్టర్‌గా ఘనత

హిందూపురం జనవరి 1 ప్రభాతవార్త

మెమెంటో అందుకుంటున్న దృశ్యం

శ్రీ సత్య సాయి జిల్లా ఇయర్ ఆఫ్ ద బెస్ట్ ఇన్స్పెక్టర్ అవార్డును హిందూపురం అప్లేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్ర ఆంజనేయులు అందుకున్నారు. పుట్టపర్తిలో శనివారం ఈ మేరకు ఎస్పీ సతీష్ కుమార్ అరుదైన అవార్డును ఆంజనేయులుకు అందజేశారు. అదనపు ఎస్పీ అంకిత కూడా పాల్గొన్నారు. సంచలనం సృష్టించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీ దోపిడీ కేసును విజయవంతంగా చేదించడం తో పాటు అనేక క్లిష్టమైన కేసులను చాకచక్యంగా విచారించి నేరస్తులను అరెస్టు చేయడం, ప్రజలతో సత్సంబంధాలను కలిగి ఉండి వారికి సత్వర న్యాయం కలిగేలా వ్యవహరించడం, ఇతర పోలీసులకు ఆదర్శంగా నిజాయితీగా పనిచేయడం మొదలగు అంశాలను పరిగణలోకి తీసుకొని పోలీసు ఉన్నతాధికారులు ఈవిశిష్టమైన అవార్డుకు ఎంపిక చేశారు. హిందూపురం మండలం తూముకుంట పారిశ్రామిక వాడలో సంచలనం రేపిన ఎస్.బి.ఐ. దోపిడీ కేసును చేయించేందుకు హర్యాన వెళ్లి కరుడుగట్టిన దోపిడీ దొంగల ముఠాను అరెస్టు చేశారు. దోపిడీకి గురైన ఖాతాదారుల బంగారు నగలను ధైర్య సాహసాలతో రికవరీ చేసిన సీఐ పర్ఫార్మెన్స్ ను గుర్తించిన పోలీసు ఉన్నతస్థాయి అధికారులు శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలో ఎస్పీ సతీష్ కుమార్ చంద్రాంజనేయుల ప్రతిభను గుర్తించి అవార్డును అందజేశారు.

గుత్తి కోట క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

గుత్తి, జనవరి 3 ప్రభాతవార్త

క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను శనివారం జిల్లా కలెక్టర్ ఆనంద్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శత్రు దుర్భేద్యంగా 16 కిలోమీటర్ల ప్రహరీ కలిగిన గుత్తి కోట అందాలతో క్యాలెండర్ రూపొందించడంపై ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌చౌదరి, గౌరవ సలహాదారుడు సూర్యనారాయణరెడ్డి, నాయకులు బాబాసాహెబ్, వీరేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీ బాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం

పరిగి జనవరీ 3 (ప్రభాత వార్త):

ఉపాధ్యాయులతో విద్యార్థులు

శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండల కేంద్రంలోని విశ్వదీప్తి పాఠశాలలో భారతదేశపు తొలి మహిళా గురువు, మహానీయ సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. సావిత్రిబాయి పూలేజీవితం నేటితరాలకు స్ఫూర్తిదాయకమని విశ్వదీప్తిపాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ కొనియాడారు. మహిళాభ్యుదయం, మహిళా సాధికారత సాధనలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. విశ్వ దీప్తి పాఠశాలలో ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ మహిళా ఉపాధ్యాయురాలు నాగమణి మాట్లాడుతూ సావిత్రీ బాయి పూలే ఆశయాలకు అనుగుణంగానే విద్యారంగంలో వినూత్న మార్పులు తీసుకురావడమే కాకుండా మహిళలను ఉన్నత స్థానాల్లో నిలబెట్టి ప్రోత్సహించే విధంగా ప్రభుత్వాలు మరిన్ని సంస్కరణలు చేపట్టాలని గుర్తు చేశారు. ఆఖరి శ్వాస వరకు కూడా ప్రజా సేవలోనే గడిపిన సావిత్రీ బాయి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. ఎన్నో అవమానాలు, అవరోధాలను దాటుకుని భర్త సహకారంతో మహిళల కోసం విద్యాలయాలు స్థాపించి వారి అభ్యున్నతి కోసం కృషి చేశారని చెప్పారు. ఏడవ తరగతి విద్యార్థిని నాగసుధామ సావిత్రిబాయి వేషధారణ, మరియు మహమ్మద్ హఫ్సా, దీక్ష మరియు పలువురు విద్యార్థులు సావిత్రిబాయి పూలే గారి సేవలను స్మరించుకొని ఆమె చేసిన గొప్ప పనులను ఉపన్యసించారు . కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, నందిని, ముబశిర, నాగప్రభ, మరియు పాఠశాల విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలతో వాడి వేడిగా సాగిన జడ్పి సర్వ సభ్య సమావేశం

మొదటిపేజీ తరువాయి.... అంశంపై కూడా ఎంపి పార్థసారధి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మధ్య వాగ్వివాదంచోటు చేసుకుంది. గత ప్రభుత్వం రాష్ట్ర గ్రాంట్‌ను ఇవ్వకపోవడం వల్లే నిధులు వెనక్కి వెళ్లాయని ఎంపి పేర్కొనగా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. మీరు ఏం చేస్తారో చెప్పండని ప్రశ్నించారు. అదే విధంగా గత వైసిపి పాలనలో ఇచ్చిన హామీలను వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని, మీరెందుకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతున్నారని ఎంపితో వైసిపి ప్రజా ప్రతినిధులు నిలదీశారు. అదే విధంగా విద్యాశాఖ గురించి జరిగిన చర్చలో ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మధ్యాహ్న భోజన పథకం ద్వారా మెరుగైన ఆహారాన్ని అందించేందుకు ప్రయత్నిస్తోంటే జిల్లా వ్యాప్తంగా కోడిగుడ్లు, చిక్కీలను సరిగా అందించకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహార లోపం తలెత్తుతోందన్నారు. పిల్లల కడుపుకొట్టి అధికారులు తింటే పాపం వస్తుందని పేర్కొన్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ.. విద్యాశాఖకు ప్రమేయం లేని అధికారుల చేత వీటిపై విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంపై జరిగిన చర్చలో సైతం..జిల్లాలో ఎన్ని కరువు మండలాలుగా ప్రకటించారు, కంది కొనుగోలులో నిబంధనలు మార్చాలని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల నుంచే కాకుండా అప్పటికప్పుడు పంటను తీసుకొచ్చిన రైతుల నుంచి పంటను కొనుగోలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. నల్లమాడ జడ్పిటిసి రామచంద్రరెడ్డి మాట్లాడుతూ.. పంచాయితీరాజ్ వ్యవస్థలో జడ్పిటిసిలు, ఎంపిటిసిలు ఎంతో కీలకమైనప్పటికీ ఆ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, దానికంటే ఆ వ్యవస్థనే పూర్తిగా రద్దు చేస్తే సరిపోతుందని కదా అని ప్రశ్నించారు. కేరళలో స్థానిక సంస్థల బలోపేతం వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధిలో ఉందని, కానీ నేడు ఒకపార్టీపై ఇంకోపార్టీ నెపం వేసుకుంటూ పంచాయితీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా జిల్లా పరిషత్ సభ్యులకు గౌరవ వేతనాలు సుదీర్ఘ కాలంగా అందక పోతుండటంపై సైతం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే అనేక అంశాలలో ఎంపి పార్థసారధి పదే పదే జోక్యం చేసుకుంటుండటంతో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మలు అభ్యంతరం వ్యక్తం చేశారు. అదే విధంగా వైద్య శాఖపై జరిగిన చర్చలపై 108, ఆరోగ్యశ్రీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్య వైఖరిపట్ల సభ్యులు సభ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికిచర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆనంద్ భరోసా ఇచ్చారు. గత సమావేశాలకు భిన్నంగా శనివారంజరిగిన సర్వ సభ్య సమావేశం సమస్యల ప్రస్తావనతో అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల వాగ్వివాదాలతో దద్దరిల్లింది. సమావేశంలో జడ్పి సిఇఓ శివశంకర్, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్య, జడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, జడ్పిటిసిలు నీలం భాస్కర్, చంద్ర, గోవిందరెడ్డి, పోతురాజు, నాగరాజు, అనంతరాజు, మంజునాథ్, మహేష్‌లతోపాటు పలువురు ఎంపిపిలు, పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలోని వార్డుల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా చర్యలు

సమస్య తెలిపిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

సొంత నిధులతో మోటార్లు పైప్ లైన్లు స్టార్టర్లు ఏర్పాటు

కళ్యాణదుర్గం జనవరి 3 ప్రభాతవార్త

తాగునీటి సమస్య పరిష్కారానికి సిద్ధమైన పరికరాలు

ఎమ్మెల్యే సురేంద్రబాబు (ఫైల్ ఫోటో)

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో తాగునీటి సమస్య నెలకొని ఉంది. గతంలో వైసిపి పాలకవర్గం వివిధ రాజకీయ కారణాలవల్ల సమర్థవంతంగా పనిచేయకపోవడంతో సమస్యలు అపరిస్కృతంగా ఉండేవి. ఇటీవల ఎమ్మెల్యే సురేంద్రబాబు సారధ్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన తలారి గౌతమి చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. మహిళా చైర్మన్గా ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు మున్సిపల్ సిబ్బంది అధికారులతో కలిసి వార్డుల్లో పాదయాత్ర తరహాలో పర్యటించారు. ప్రజలను నేరుగా కలుసుకొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఏ వార్డుకు వెళ్లిన ప్రధానంగా తాగునీటి సమస్య ఉందని మహిళలు చెప్పారు. ఈ సమస్యను చైర్మన్ తలారి గౌతమి స్థానిక శాసనసభ్యులు సురేంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. సమస్య విన్న క్షణమే సొంత నిధులతో 7.5 బీ.శి సోమర్థం గల ఐదు మోటార్లు, అవసరమైన స్టార్టర్లు, పైపులు సమకూర్చారు. వెంటనే మున్సిపల్ సిబ్బంది తాగునీటి సమస్య ఉన్న వార్డుల్లో మరమ్మత్తు పనులు చేపట్టారు. కొత్త చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన తలారి గౌతమి ప్రజల సమస్యలను తెలుసుకోవడం, సమస్య ఏదైనా తక్షణమే స్పందించి మంచి ఎమ్మెల్యే సురేంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లడం, తాగునీటి సమస్య పరిష్కారం కావడం పట్టణములోని వార్డులోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సమన్వయంతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

-వైద్యులు, సిబ్బందికి సూచించిన డీసీహెచ్ఎస్ డాక్టర్ డేవిడ్ సెల్వన్‌రాజ్

-ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిను తనిఖీ చేసిన డీసీహెచ్ఎస్

-ఐవీఆర్ఎస్ కాల్‌లో పిర్యాదుల తరువాత పరిస్థితుల్లో మార్పులపై ఆరా

ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త

ఇన్ పేషెంట్లను పలుకరించి వైద్య సేవలపై ఆరా తీస్తున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ డేవిడ్ సెల్వన్‌రాజ్

వైద్యాధికారి డాక్టర్

03ATP03_03ATP03.qxd 03-01-2026 PM 10:41 Page 1

బీసీ రక్షణ చట్టం చారిత్రాత్మకరం

బీసీ సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు అశ్వర్థతో కలిసి అమర్‌యాదవ్

అనంతపురం న్యూటౌన్, జనవరి 3 ప్రభాతవార్త

బీసీలపై సామజిక బహిష్కరణ, ధూషణలు, దాడులు, వేధింపులు ఇతర అఘాత్యాలను నియంత్రించేందుకు బీసీలు రక్షణ చట్టం తేవడం దేశ చరిత్రలోనే అతిపెద్ద చరిత్ర ఆత్మకమని టియన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అమర్ యాదవ్ అన్నారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు అశ్వర్థతో కలిసి అమర్‌యాదవ్ మాట్లాడుతూ.. కొందరు అగ్రవర్ణాల రాజకీయ నాయకులు గ్రామాలలో ఉండే బీసీల ఎదుగుదల ఓర్చలేక అనవసరంగా దాడులు చేసేవారని తెలిపారు. ప్రభుత్వ అధికారులను అయితే వాళ్ల శాఖల్లో పని చేయకుండా నోటికి వచ్చినట్టు మాట్లాడి, మా ప్రభుత్వాలు వస్తే మీ అంతు చూస్తాం మిమ్మల్ని సస్పెండ్ చేస్తామని బీసీ అధికారులను వేధించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి సందర్భాలలో బీసీ రక్షణ చట్టం తేవడం సీఎం చంద్రబాబు నాయుడుకి బీసీ ప్రజలందరూ రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు. బీసీ రక్షణ చట్టాన్ని శాసనమండలి, శాసనసభ్యులు అందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ బిల్లుకు మద్దతు తెలిపి అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ ఆమోదముద్ర పడేలా ప్రతి ఒక్క సభ్యుడు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం విజయ్, రాజేష్, పార్థసారథిలు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల మహిళా అధ్యాపకులకు సావిత్రిబాయి పూలే అవార్డు

అనంతపురం న్యూటౌన్, జనవరి 3 ప్రభాతవార్త

ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న దృశ్యం

భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయు రాలు, సామాజిక సంస్కర్త, కవయిత్రి, బాలికల విద్య, మహిళల హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే దినోత్సవం జనవరి 3 పురస్కరించుకొని బాపట్ల జిల్లాలోని బుర్ర వారి పాలెంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలకు చెందిన తెలుగు అధ్యాపకురాలు వాఘులపల్లి ఫిరోజ, హింది అధ్యాపకురాలు నరాల శ్రీదేవిలకు సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు కేసన శంకర రావు, పలువురు జిల్లా ప్రముఖులు, ఎంపీ, రచయితలు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. మహిళా అధ్యాపకులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పలువురు ప్రశంసించారు.

హెచ్‌లకు షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఎపిటిఎఫ్ 1938 అనంతపురం జిల్లా శాఖ

అనంతపురం న్యూటౌన్, జనవరి 3 ప్రభాతవార్త

పదవ తరగతి వందరోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం విద్యార్థులకు పరీక్ష పెట్టి మార్కులను ఆన్లైన్లో నమోదు చేయలేదని అనంతపురం జిల్లాలోని 46 మంది ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అనంతపురం డిఇఓ షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని ఎపిటిఎఫ్ 1938 అనంతపురం జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తున్నదని జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్యాట్రో చైర్మన్ శ్రీనివాస్ నాయక్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పాఠశాలల పనివేళల తర్వాత తరగతుల నిర్వహణ అనేది ఐచ్ఛికంగా ఉండాలి తప్ప నిర్బంధంగా ఉండకూడదని ఎపిటిఎఫ్‌గా తెలియజేస్తున్నాము. కాబట్టి పాఠశాలల పని వేళల తర్వాత పనిచేయలేదని, ఆన్లైన్‌లో మార్కులు నమోదు ఆలస్యం అయ్యిందని షోకాజ్ నోటీసులు జారీ చేయడం సమంజసం కాదని తక్షణమే షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలని ఎపిటిఎఫ్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

షోకాజ్ నోటీసులు జారీ చేయడం అన్యాయం

- గిరిజన ఉపాధ్యాయ సంఘం నేతలు

ఉదయం పాఠశాల ప్రారంభమైనప్పటి నుండి వివిధ రకాల యాప్‌లతో ఇబ్బంది పడుతున్న తరుణంలో పదవ తరగతి విద్యార్థుల కొరకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి రోజు సాయంత్రం విద్యార్థులకు పరీక్ష పెట్టి ఏ రోజుకు ఆరోజు ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదన్న నెపంతో జిల్లాలో ప్రధానోపాధ్యాయులు 46 మందికి షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి గుజ్జల శివయ్య, డెగావత రవీంద్రనాథ్ తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రధానోపాధ్యాయులకు ఇచ్చినటువంటి షోకాజ్ నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని, జిల్లా విద్యాశాఖ అధికారికి గిరిజన ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేస్తోంది.

ఘనంగా బోనగిరి మహనందరెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలియజేసిన వైకాపా నాయకులు,మిత్రులు

పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జనవరి03ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామ వైసిపి నాయకుడు బోనగిరి మహనందరెడ్డి నూరేళ్లు ఆరోగ్యంగాను, కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని మండల వైకాపా నాయకులు, మిత్రులు, కుటుంబ సభ్యులు పేర్కొన్నా రు. బోనగిరి మహనందరెడ్డి వ జన్మదిన వేడుకలను శనివారం ఆయనను వైకా పా సీనియర్ నాయకులు, మిత్రులు, కుటుంబ సభ్యులు, టమోట మండిల యజమానులు, బైయ్యరులు, రైతులు కలిసి ఆయనకు పుష్పగుచ్చాలు అందించి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయనకు శుభాకాంక్ష లు తెలియజేశారు. అనంతరం వారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనగిరి మహనందరెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని వైకాపా నాయకులు,టమోట మండిల యాజమానలు, బైయ్యరలు, రైతులు ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. మహనందరెడ్డి నూరేళ్లు ఆరోగ్యంగాను, కుటుంబ సభ్యులతో సంతోషమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడంజరుగుతుందన్నారు.

రైల్వే లైన్ వల్ల కల్లూరు జడ్పీ పాఠశాలకు రాకపోకల ఇబ్బందులు

గార్లదిన్నె, జనవరి 03,ప్రభాతవార్త

గార్లదిన్నె మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రైల్వే లైన్ అడ్డుగా ఉండటంతో సరైన గేటు మార్గం లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంఎల్సి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రస్తావించారు. రైల్వే అధికారులతో తక్షణమే చర్చించి విద్యార్థులకు సురక్షితమైన, సులువైన రాకపోకల మార్గం కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు.

సమస్యలను ప్రస్తావిస్తున్న ఎంఎల్సి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి.

ఎంపీ,ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీ అధికారులు

అనంతపురంరూరల్ , జనవరి 02 ప్రభాతవార్త

ఎంపీ ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

నూతన సంవత్సరం సందర్భంగా పంచాయతీ అధికారులు ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు,శ్రీధర్ రావు, పంచాయతీ కార్యదర్శులు యు. హిదయాతుల్లా, సర్దార్ వలి,, రఘురాం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ల ను వారి నివాసనికి వెళ్లి కలిసి నూతన సంవత్సరశుభాకాంక్షలను తెలియజేశారు. ఈ నేపథ్యం లో ఎంపీ, ఎమ్మెల్యే కూడా తనను కలిసిన వారితో ఆప్యా యంగా మాట్లాడుతూ నూతనసంవత్సరశుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపి సుఖ సంతోషాలతో విలసిల్లాలని సకాలంలో వర్షాలు కురవాలని కోరు కుంటూ ప్రతి ఒక్కరికి శుభాలు జరగాలని ఎంపీ, ఎమ్మెల్యే ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అలాగే ఆయా శాధికారులు ప్రభుత్వం ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను అధికమించి సత్ఫలితాలను సాధిస్తూ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని అధికారులకు ఎంపీ, ఎమ్మెల్యే సూచించారు. ఎంపీ, ఎమ్మెల్యే ను కలిసిన వారు విద్యార్థులకు అవసరమయ్యే విధంగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు తదితర సామాగ్రిని ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

రూట్స్ పబ్లిక్ స్కూల్‌లో రోడ్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన

అనంతపురం రూరల్,జనవరి 03 ప్రభాతవార్త

రోడ్డు సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం లో భాగంగా రూట్స్ పబ్లిక్ స్కూల్ నందు శనివారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు రూట్స్ పబ్లిక్ స్కూల్‌లో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలకు కారణాలను చూపిస్తూ వాటిని ఎలా ఎలా ఎదుర్కోవాలో కొన్ని ఉదాహరణలు చెబుతూ అవగాహన కల్పించడం అయినది . దీనితోపాటు డ్రైవర్లకు క్లీనర్లకు ఉపాధ్యాయులకు కూడా పాటించవలసిన నియమాలను గురించి తెలియజేసారు. విద్యార్థుల తల్లితండ్రులు పెద్దలందరూ ఉత్సాహంగా దీంట్లో పాల్గొని నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెబుతూ ప్రజలలో చైతన్యమే చాలా ముఖ్యమన్నారు. పిల్లలు స్వయంగా తామే వాహనాలు నడపకూడదని , 18 సంవత్సరాల తర్వాత మాత్రమే లైసెన్స్ తో నడపడానికి అర్హత ఉందని, అప్పుడు కూడా హెల్మెట్లు ధరించే రోడ్డు పైకి రావాలని, వెనుక ఉన్నవారు సైతం హెల్మెట్లు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వసంతలక్ష్మి, హెడ్మాస్టర్ ప్రతీష్ కుమార్, డెరైక్టర్ విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

మాభూమి అక్రమంగా సాగు చేసుకుంటున్న శివప్రసాద్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

- మా భూమి లోకి మేము పోయే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి: భూ యజమాని మాల మురళి.

భూ హక్కు పత్రాలు చూపిస్తున్న భూ యజమాని మాల మురళి.

అనంతపురం రూరల్, జనవరి 03 ప్రభాతవార్త

మా భూమిలో అక్రమంగా సాగు చేసుకుంటున్నా శివప్రసాద్‌రెడ్డి పై ఉన్నతాధికారుల చర్యలు తీసుకొని మా భూమి లోకి మేము పోయే విధంగా చూడాలని భూ యజమాని మాల మురళి కోరారు. అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామ పొలం సర్వేనెంబర్ 389/2 లో 5.12 ఎకరాలు 1990 లో హరిజన ముత్యాలప్ప పేరిట డి పట్టా ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, అనంతరం ముత్యాలప్ప మనవడి అయినా మాల మురళి అనే నాకు 2014 లో అధికారులు పట్టాదారు పాసుబుక్ మంజూరు చేయడం జరిగిందని వాటితో పాటు 1బి అడంగల్ ఆన్లైన్లో ప్రభుత్వ రికార్డు పరంగా మురళి కి సర్వ హక్కులు కలిగి ఉండడంతో కందుకూరు బ్యాంకు లో క్రాప్ లోన్ కూడా మేము తీసుకోవడం జరిగిందని ఆ భూమి మీద అన్ని హక్కులు మాకు కలిగి ఉన్న కూడా మా భూమి పక్కన ఉన్న ఆర్ శివప్రసాద్ రెడ్డి మా భూమిని అక్రమంగా సాగు చేసుకుంటూ మమల్ని భూమిలోకి రానీయకుండా అడ్డుపడుతున్నారని, శనివారం కూడా సాగు చేయడానికి వెళితే రానీయకుండా అడ్డుకున్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి మా భూమిలోకి మేము పోయే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ ను కోరుచున్నామన్నారు.

శిథిలావస్థలో ఇల్లూరు చెన్నకేశవ స్వామి ఆలయం

గార్లదిన్నె,జనవరి 03,ప్రభాతవార్త



శిథిలావస్థలో ఉన్న ఇల్లూరు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం

గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామంలో పెన్నా నది ఒడ్డున ఉన్న 14వ శతాబ్దానికి చెందిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం శిథిలావస్థకు చేరింది. విజయనగర సామ్రాజ్య కాలంలో హరిహర-బుక్కరాయల చేత నిర్మితమైన ఈ ఆలయం ఒకప్పుడు రాజమర్యాదలతో వెలుగొందింది. వంశపారంపర్యంగా అర్చకులు సేవలు కొనసాగిస్తున్నప్పటికీ, నిధుల లేమితో ఆలయ నిర్వహణ కష్టంగా మారింది. దేశంలో అరుదైన ప్రయోగ ముద్రతో ఉన్న చెన్నకేశవ విగ్రహం ఇక్కడ ఉండడం విశేషం. చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఈ ఆలయాన్ని టీటీడీ దత్తత తీసుకుని పునరుద్ధరించాలని భక్తులు కోరుతున్నారు.

5 మంది మట్కాబీటర్లు అరెస్ట్

- రూ. 58,060 స్వాధీనం

తాడిపత్రిఅర్బన్, జనవరి 3 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ఓంశాంతినగర్‌లో మట్కా నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పట్టణ సిఐ ఆరోహణరావు, ఎస్ఐ గౌస్‌బాషా సిబ్బందితో కలిసి శనివారం దాడులు నిర్వహించారు. మట్కా నిర్వహిస్తున్న మహమ్మద్ రజాక్, రమణతో పాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 58,060 రూపాయల నగదుతో పాటు మట్కా పట్టీలు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ పేర్కొన్నారు.

మీకు నీళ్లు ఇచ్చేందుకే నేను వచ్చా

- కొర్రకోడు గ్రామం వద్ద వ్యవసాయ కూలీలతో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాటామంతి

మహిళా రైతులతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

పంటను పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

కూడేరు, జనవరి 3 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మహిళా రైతు కూలీలతో ముచ్చటించారు. శనివారం కూడేరు మండలం కొర్రకోడు గ్రామం మీదుగా వెళుతూ మహిళా వ్యవసాయ కూలీలను చూడగానే వెంటనే తన కారు ఆపి కిందకి దిగి.. నేరుగా వెళ్లి వారితో మాట్లాడి మంత్రి తన్మయత్వం చెందారు. మహిళా కూలీల సమస్యలు అడిగి తెలుసుకుని, వారికి తాము అండగా ఉంటామని మంత్రి భరోసాని ఇచ్చారు.ఈ సందర్భంగా ఉదయం ఎన్ని గంటలకు పనులకు వస్తారు, ఎంతసేపు పని చేస్తారు, మీకు తల్లికి వందనం వస్తోందా, ఎంతమంది పిల్లలకు వచ్చింది, ఈ ప్రభుత్వం ఏం చేస్తే ఇంకా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది, తదితర వివరాలను కూలీలతో మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మా పిల్లలకు తల్లికి వందనం వస్తోందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. మీకు నీళ్లు ఇచ్చేందుకే నేను వచ్చానన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పేజ్2లో భాగంగా రూపొందించి ఆగిపోయిన మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (కమ్యూనిటీ లిఫ్ట్ కమ్ డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్,) పనులను గత ప్రభుత్వం వచ్చాక నిలిపివేయడం జరిగిందని, లేకపోతే ఈ పాటికే మీ అందరికీ సాగునీరు వచ్చేదన్నారు. రైతులు, రైతు కూలీలందరూ బాగుండాలని ఆకాక్షించారు. ఇప్పుడు మాత్రం నీరు ఇచ్చేందుకే వచ్చామని, ప్రతి ఎకరాకు సాగు నీరు ఇవ్వాలనేదే తమ లక్ష్యం అన్నారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే అర్జీల రూపంలో అందించాలని, వాటిని తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. వచ్చే ఆరు నెలలకు అటు ఇటుగా నీరు ఇస్తామని తెలియజేశారు. అనంతరం జయపురం గ్రామం వద్ద టమోటా రైతులతో మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం ధర ఎంత ఉంది, దిగుబడి, ఆదాయం బాగా వచ్చిందా అంటూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు, మహిళా కూలీలు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా 5వ తేదీన అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలకు ఆదేశం

- ఎంపీడీఓ కుళ్లాయిస్వామి

ఎంపీడీఓ కుళ్లాయిస్వామి

కూడేరు, జనవరి 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వీబీ జిరామ్‌జి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో ఈ సభలను నిర్వహించాలని ఇందులో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి సూచించారు. స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తూ, గ్రామాల్లోని వీధులు, డ్రైనేజీలు మరియు బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేసేలా కార్యక్రమాలను రూపొందించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కూడా భాగస్వామ్యం కావాలని, ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ నూతన పథకం గురించి తెలుసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రుషిస్యంగ మహాముని జ్ఞాపకార్థం అన్నదానం

జ్ఞాపికను అందజేస్తున్న రామ్‌చరణ్ యాదవ్

శింగనమల, జనవరి 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శింగనమల మరువకొమ్మవద్ద శనివారం రుషిస్యంగమహాముని, శ్రీరంగరాయల జ్ఞాపకార్తం 27వ శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు రామ్‌చరణ్ యాదవ్ పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రామనికి చిన్నమట్లగొంది గ్రామానికి చెందిన రాజశేఖర్ ఆచారి, ఎంపిడిఓ భాస్కర్‌లు సహకారం అందించారన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ ఆచారికి స్వామివారి చిత్రపటాన్ని వారు బహుకరించారు.

బీసీల పట్ల చిన్నచూపు సిగ్గు సిగ్గు

అనంతపురం కల్చరల్, జనవరి 3 ప్రభాతవార్త

దేశంలో మహిళా సాధికారత.. స్త్రీల అక్షరాస్యత కోసం ఉద్యమించిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సిగ్గు సిగ్గు అని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని జడ్పీ కార్యాలయానికి వస్తే.. సావిత్రిబాయి పూలే ఉన్న ప్రాంగణమంతా చెత్తాచెదారంతో నిండిపోయింది అన్నారు. కనీసం ముందు రోజు అయినా ప్రాంగణాన్ని సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని శుభ్రం చేయాలన్న ధ్యాస కూడా కూటమి ప్రభుత్వంలోని అధికారులకు లేకుండా పోయిందన్నారు. ఇదే విషయాన్ని బీసీ సంక్షేమ శాఖ డిడిని వివరణ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారన్నారు. బాధ్యతాయుతమైన అధికారిగా ఉన్న డిడి నిర్లక్ష్య వైఖరి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని భాస్కర్ బాబు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షుడు వాల్మీకి హరి, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిసి అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా బిసి విద్యార్థి అధ్యక్షుడు కేశవ్ కుమార్, విద్యార్థి నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, గురు, బిసి యువ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

కులాలకు అతీతమైన నాయకత్వమే నిజమైన ప్రజా స్వామ్యం

- ప్రజల మేలు రాష్ట్ర అభివృద్ధి కోసం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం అవసరం
- వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి, ప్రవాసాంధ్ర రెడ్డి సంఘ సమావేశానికి హాజరైన సభ్యులు

శింగనమల, జనవరి 3 ప్రభాతవార్త

కులాలకే పరిమితమైన రాజకీయాలు ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తాయని అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసే నాయకత్వమే నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది అని వైఎస్ఆర్‌సిపి రాష్ట్రప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. కువైట్‌లో ప్రవాసాంధ్ర రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన సమావేశంలో మాట్లాడుతూ.. రెడ్డి సమాజం చరిత్ర పరంగా ఒక కులానికి మాత్రమే పరిమితం కాకుండా సమాజానికి దిశ నిర్దేశం చేసిన నాయకత్వాన్ని అందించిందని ఆయన పేర్కొన్నారు. ఆలోచన, త్యాగం సిద్దాంతం, రాజ్యాంగ విలువలు, మానవత్వం వంటి విలువలను తరతరాలుగా దేశానికి అందించిన ఘనత రెడ్డి సమాజానిదని ఆయన తెలిపారు. అదే సాంప్రదాయం నేటి రోజుల్లో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం, సమానత్వం, రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ కొనసాగుతోందని అన్నారు. రైతులు కార్మికులు పేదల హక్కుల కోసం తరిమెల నాగిరెడ్డి సిద్దాంత పరంగా పోరాడారని దేశానికి రాజ్యాంగ గౌరవాన్ని చాటిన నేతగా నీలం సంజీవరెడ్డి పాత్రను గుర్తు చేస్తూ ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల కోసం పాలనకు ఆదర్శంగా నిలిచిన డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పాలనను గుర్తు చేస్తూ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వివక్ష లేకుండా కొనసాగాయన్నారు. కువైట్‌లో ప్రవాసాంధ్ర రెడ్డిస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అహ్మదీ ప్రాంతంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆడిటోరియంలో రెడ్డిగారి సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించామని అసోషియేషన్ అధ్యక్షులు నాగిని నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ అంబాసిడర్ పరిమిత త్రిపాటి, గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బిహెచ్, కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, దుబాయ్‌రెడ్డి సంఘం అధ్యక్షులు గాడిరెడ్డయ్య రెడ్డి, దుబాయ్ ప్రముఖ వ్యాపార వేత్త సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు.

మద్దెల చెరువు సూరి ఘాట్‌కు నివాళులు అర్పించిన దాసరి వెంకటరమణ

శింగనమల, జనవరి 3 ప్రభాతవార్త

మద్దెల చెరువు సూర్య నారాయణరెడ్డి 15వ వర్ధంతి పురస్కరించుకుని ఆయన భార్య గంగుల భానుమతి శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో శింగనమలం నాగలగుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకటరమణ, మాజీ డీలర్ ఆదినారాయణ, వెంకి నాయకులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

కామ్రేడ్ రామకృష్ణారెడ్డి, కామ్రేడ్ రామస్వరూపరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

- ప్రజా ఉద్యమాలు ప్రతిఘటన ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం

మాట్లాడుతున్న నాయకులు

అనంతపురం, జనవరి 3 ప్రభాతవార్త బ్యూరో

కామ్రేడ్ రామకృష్ణారెడ్డి, కామ్రేడ్ రామస్వరూపరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం అని ప్రజా ఉద్యమాలు ప్రతిఘటన ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని భారత కార్మిక సంఘాల సమాఖ్య నేతలు పేర్కొన్నారు. నగరంలో శనివారం భారత కార్మిక సంఘాల సమాఖ్య కార్యాలయంలో నగర కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ రామకృష్ణారెడ్డి, కామ్రేడ్ రామస్వరూపరెడ్డిల వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ కామ్రేడ్ రామకృష్ణారెడ్డి, కామ్రేడ్ రామస్వరూపరెడ్డి అమరత్వం వర్ధిల్లాలి, అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం, నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా ఐఎఫ్‌టియు నగర కమిటీ అధ్యక్షులు దావిద్ వహించారు. ఐఎఫ్

రైతులకు ఇచ్చిన హామీని అమలు చేశాం

- పట్టాదారు పాసుపుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలకు స్వస్తి
- ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

రైతులకు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, జనవరి 3 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో రైతులకు ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి రైతు సమస్యలు పరిష్కరించి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందజేస్తామని ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే హామీని అమలు చేశామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కదిరి రూరల్ మండలంలోని కదిరి కుంట్లపల్లి గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను దరఖాస్తుల రూపంలో ప్రజలు అందించగా వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం అయ్యే సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. జగన్ ఐదేళ్ల అసమర్థ పాలన చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై తన బొమ్మలు, పార్టీ రంగులు వేసుకుని ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతుంటే ఓర్వలేక అవాస్త ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు అధజకారంలోకి రాగానే రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలు అందిస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు రాజముద్రతో కలిగిన పాసుపుస్తకాలను రైతులకు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలు తగ్గించామన్నారు. ప్రజలపై భారం వేయకుండా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఇంటి పట్టాలు, రస్తా, డ్రైనేజీ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశలు జారీ చేశారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జవాబుదారీగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంటి పట్టాల విషయంలో అనేక అక్రమాలు జరిగాయని, నిరుపేదలకు అన్యాయం జరిగిందని, అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే మంత్రి కోరినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరు అందించి సాగు, తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. కందులకుంట, చలమకుంట్ల పల్లి గ్రామస్తులు కులాలను, మతాలను చూసి ఎన్నికల ముందుకు వెళ్తున్నారని, వాటికి స్వస్తి పలకాలన్నారు. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని, ఇంత పెద్ద ఎత్తున గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం బ్రాహ్మణపల్లిలో ఆయుష్ ఆరోగ్య మందిర్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వివిఎస్ శర్మ, తహశీల్దారు మురళీ కృష్ణ, ఎంపిడిఓ పోలప్ప, వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన మాజీ మంత్రి పల్లె

- ఎస్‌సి, బిసి కాలనీలకు స్థలం కేటాయించిన పల్లె - కంచరవాండ్లపల్లి గ్రామస్తులకు సొంత ఖర్చుతో ఇంటి స్థలాలు - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

అమడగూరు, జనవరి 3 ప్రభాతవార్త

అమడగూరు మండలం పులకుంటపల్లి గ్రామంలోని దాదాపు 83 మంది రైతులకు శనివారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పట్టాదారుపాసుపుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా ఎస్‌సి కాలనీ, బిసి కాలనీలకు మాజీ మంత్రి పల్లె స్థలం కేటాయించారు. కంచరవాండ్లపల్లి గ్రామస్తులకు సొంత ఖర్చుతో ఇంటి స్థలాలు కేటాయిస్తామని పల్లె పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతును రాజుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. గత వైసిపి ప్రభుత్వం జగన్ ఫోటోతో ఆస్తుల తాకట్టు పెట్టాలని వైసీపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ తెచ్చిందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే జగన్ తెచ్చిన యాక్ట్ రద్దు చేసి ప్రభుత్వ రాజముద్రతో ప్రతి రైతుకు పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ చేయాలనీ ఎవరి ఆస్తులు వారి చేతుల్లో భద్రంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వం రీ సర్వే చేయించి ఎవరి భూమి వారికే హక్కు కల్పించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో సుపరిపాలన అందిస్తున్నారన్నారు. జనవరి 2 నుంచి 9 వరకు ప్రతి పంచాయతీలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు నిర్వహిస్తున్నారన్నారు. ఆస్తి విషయాల్లో ఎవరు కూడా తగాదాలు పడకుండా ఎంతో పారదర్శకంగా రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని పల్లె కోరారు. ఆస్తి ప్రతి మనిషి జీవితానికి పూర్తి భద్రత యోగ్యత అన్నారు. వైసిపి పాలనలో రెవెన్యూ సమస్యలు తగాదాలు తలెత్తడం వల్లే వీటికి కారణమైందన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకురావడం వల్లనే జగన్‌ను రైతులు ఇంటికి పంపించారన్నారు. ఎవరి భూములు వారికి హక్కు ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తోందన్నారు. ఇది రైతు రాజ్యమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ తహశీల్దార్ మహేష్‌రెడ్డి, కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, శ్యామ్‌బాబునాయుడు, పిఏలు లక్ష్మీనారాయణ, మాజీ కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నంజప్ప, సర్వేయర్ సురేంద్రబాబు, మాజీ సర్పంచు కెవి రమణ, పెద్దక భాస్కర్‌రెడ్డి, వెంకటరమణరెడ్డి, ఉపాధ్యక్షులు తిరుపాల్, వల్లీపి కిష్టప్ప, ప్రభాకర్‌రెడ్డి, నాగేంద్రరెడ్డి, తుమ్మిలరెడ్డి, కడపల కృష్ణరెడ్డి, టైలర్ జయరాం, బూత్ కన్వీనర్ కిష్టప్ప, మూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్లు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారుపాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి పల్లె

శివాలయం పునర్నిర్మాణానికి భారీగా విరాళాలు..

ఒక రోజే 26లక్షల రూపాయలు ఎమ్మెల్యే దగ్గుపాటి ద్వారా అందజేసిన దాతలు
అడిగిన వెంటనే ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం నిధులు ఇచ్చింది
దాతలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి

ఎమ్మెల్యే దగ్గుపాటికి విరాళాలు అందజేస్తున్న దాతలు

అనంతపురం జనవరి 3 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని మొదటి రోడ్ లో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండరామస్వామి ఆలయ పునర్నిర్మాణానికి పెద్ద ఎత్తున విరాళాలు వస్తున్నాయి. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా పలువురు దాతలు విరాళాలు అందజేశారు. శివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఆలయ ఛైర్మెన్ నరేంద్ర చౌదరి రూ.10 లక్షలు, లక్ష్మీరెడ్డి, శ్రీనివాస్ చౌదరిలు రూ.6లక్షలు, మాధవీలత రూ. 2లక్షలు, శివరాం ప్రసాద్ రూ.2లక్షలు, చిరంజీవి రెడ్డి , చరిత, మల్కారి రామచంద్రారావు కుమారులు రూ.10,1116, బల్లా పల్లవి, ఆదిశేషయ్య రూ.10116, చంద్రమోళి ఒక లక్ష రూపాయలతో పాటు మరికొందరు దాతలు విరాళాలు అందజేశారు. దీంతో విరాళ మొత్తం 2677905 రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ శివాలయం పునర్నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. 102 ఏళ్ల చరిత్ర ఉన్న శివాలయం పునర్నిర్మాణం కోసం 8 నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు వెళ్లామన్నారు. ఆయన వెంటనే స్పందించి దేవాదాయ శాఖకు సంప్రదించాలని సూచించారన్నారు. అక్కడ మంత్రి ఆనం నారా రామనారాయణరెడ్డి ఆలయ చరిత్ర తెలుసుకొని 80 శాతం నిధులు మంజూరు చేశారన్నారు. మిగిలిన 20 శాతం నిధులకు దాతలు సహకరించాల్సి ఉందన్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున విరాళాలు వస్తున్నాయని నగరంలో భక్తులు తమ శక్తి కొద్దీ విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. నగరంలో పురాతన ఆలయాల పునర్నిర్మాణం చేపట్టే విధంగా భవిష్యత్తులో పనిచేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు కూడా విరాళాల కోసం బాగా పనిచేస్తున్నారన్నారు. వచ్చే మాఘ మాసానికి పనులు ప్రారంభిస్తామని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

పుట్టపర్తి కోర్టు పనితీరు భేష్

అడిషనల్ డిస్ట్రిక్ట్ స్పెషల్ జడ్జ్ హరి

డిస్టిక్ స్పెషల్ జడ్జికి స్వాగతం పలుకుతున్న జూనియర్ సివిల్ జడ్జి

పుట్టపర్తి టౌన్, జనవరి 03, ప్రభాతవార్త

కోర్టు పనితీరుపై ఫ్యామిలీ కోర్టు సెవెంత్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి టి.హరిత సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం వార్షిక తనిఖీ లో భాగంగా ఆమె కోర్టు ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి జూనియర్ జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ తో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి అద్వర్యం లో బార్ సభ్యులు ఏ డి జె హరిత కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏ డి జె కోర్టు పనితీరుపై బార్ సభ్యుల తో వాకబు చేశారు. పరిపాలన తీరు(అడ్మినిస్ట్రేషన్) రికార్డుల నిర్వహణ కేసుల సత్వర పరిష్కార దిశగా పురోగతి ఉందని అభిప్రాయపడ్డారు.లోక్ అదాలత్ ద్వారాఎక్కువ కేసులకు చక్కటి పరిష్కారం చూపుతున్నారని ప్రశంసించారు. ప్రధానంగా బార్ అండ్ బెంచ్ మధ్య సత్సంబంధాలు భేషుగ్గా ఉన్నాయని తద్వారా డిస్పోజల్ సంఖ్య మెరుగ్గా ఉందన్నారు. ప్రధానంగా కోర్టు పరిసరాలను సైతం చక్కగా తీర్చిదిద్దడం లో జడ్జి చొరవ మూలంగానే సాధ్యమైందని ఆమెకు బార్ సభ్యులు వివరించారు. ప్రశాంతతకు నిలయమైన పుట్టపర్తి లో పనిచేయడం ద్వారా సదరు వాతావరణం ఇక్కడ పనిచేసే కార్యాలయాల్లో ప్రతిబింబిస్తుందన్నారు. ఇక్కడ పనిచేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి పనితీరుపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.తదుపరి న్యాయవాదులు ఏ డి జె హరిత ను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి దుష్యాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి తోపాటు బార్ సభ్యులు అథావుర్ రహమాన్, లెక్కల యదుభూషన్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సఖి సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

-ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం
-ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, జనవరి 3 ప్రభాతవార్త

సఖి సురక్షను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. స్థానిక పరిటాల రవి కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన సఖి సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. 15 ఏళ్లు పైబడిన పొదుపు సంఘాల మహిళలకు ఆధునిక పరికరాలతో ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 5 మిల్లీ లీటర్ల రక్తాన్ని ఇవ్వడం ద్వారా దాదాపు 16 రకాల వ్యాధులను గుర్తించవచ్చన్నారు. రాష్ట్రంలోని 90 శాతం ప్రభుత్వాసుపత్రిల్లో 5 లక్షల వరకు వైద్య సేవలు ఉచితంగా పొందవచ్చని పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధులైన థైరాయిడ్, గుండె జబ్బులు, రక్తహీనత, రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్లను ముందస్తుగా గుర్తించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కెసి హరికుమార్, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీదేవి, మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్, నాయకులు తలారి మస్తానప్ప, కేశప్ప, ఫజులు, గుజరి మహమ్మద్‌ఖాజా, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై కఠిన చర్యలు తీసుకోండి..!

సీఐ శ్రీనివాసులుతో చర్చిస్తున్న డీఎం మురళీధర్

యాడికి(తాడిపత్రి), జనవరి 3, ప్రభాతవార్త:

తాడిపత్రి డిపోకు చెందిన కండక్టరు వెంకటరమణపై దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని శనివారం తాడిపత్రి డిపో మేనేజర్ మురళీధర్ యాడికి సీఐ శ్రీనివాసులును కోరారు. శుక్రవారం రాత్రి గుత్తి నుంచి తాడిపత్రికి వెళుతున్న పల్లెవెలుగు బస్సులో విధులు నిర్వహిస్తున్న కండక్టర్ వెంకటరమణను నిట్టూరుకు చెందిన కొందరు వ్యక్తులు విచక్షణా రహితంగాదాడిచేసి కొట్టడంపై ఆయనఅసహనం వ్యక్తంచేశారు. వెంకటరమణతో పాటు మరి కొందరు సిబ్బందితో కలసి వచ్చిన ఆయన నిందితులు ప్రవర్తించిన తీరుపై ఫిర్యాదుచేశారు. నిట్టూరు బస్టాండుకు బస్సు చేరుకోగానే నిట్టూరు దిగేవారు ఉంటే ముందుకు రావాలని కండక్టర్ కోరగా..ప్రతి రోజూ చూస్తున్నావు..నేను ఉన్నానని తెలియదారా అంటూ కండక్టర్ చొక్కా పట్టుకొని దాడికి పాల్పడ్డాడని, బస్టాండులోనే ఉన్న సదరు వ్యక్తి బంధువులు కూడా బస్సులోకి ఎక్కి ఏమి జరిగిందని విచారించకుండా విచక్షణా రహితంగా తనపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని బాధితుడు వెంకట రమణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన సీఐ శ్రీనివాసులు వెంటనే ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఈశ్వరయ్య, సుధాకర్‌లతో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

– ఖండించిన సంఘాలు : ఏపీఎస్ఆర్టీసీ కండక్టరు బీవీ రమణపై శుక్రవారం రాత్రి జరిగిన దాడిని ఆర్టీసీ కార్మిక సంఘాలు శనివారం తీవ్రంగా ఖండించాయి. నిత్యం ప్రయాణికుల సేవలో జీవనం సాగించే ఆర్టీసీ ఉద్యోగులపై ఇటీవల దాడులుఎక్కువయ్యాయని, ఇలాంటిదౌర్జన్యకర పరిస్థితులపై ఆర్టీసీ, పోలీసు ఉన్నతాధికారులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇకపై ఆర్టీసీ ఉద్యోగులపై దాడులు జరిగితే సహించేది లేదని, నిందితులను రిమాండ్‌కు పంపేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆ యూనియన్ నాయకులు ప్రతాప్ నారాయణ, కేజీఎన్ బాబు, మహేష్, నాగేశ్వరరెడ్డి, బాలరంగయ్య, ఎమ్ఎమ్ సుధాకర్, బాలపెద్దన్న తదితరులు పేర్కొన్నారు.

–యాడికి మండలం నిట్టూరు వద్ద శుక్రవారం రాత్రి కండక్టర్ బీవీ రమణపై నిట్టూరు గ్రామస్థులు దాడిచేయడాన్ని జైభీమ్ అసోసియేషన్ డిపో సెక్రటరీ ఎమ్‌వీ రాముడు, ప్రెసిడెంట్ పీవీ స్వామి, వైస్ ప్రెసిడెంట్ ఎమ్మార్ ఆంజినేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ తదితరులు తీవ్రంగా ఖండించారు. కండక్టర్‌పై దాడిచేసిన వారిని కఠిన శిక్ష పడేలా పోలీసు వారికి సిఫార్సు చేయాలని వారు డిపో మేనేజర్‌ను కోరుతున్నట్లు పేర్కొన్నారు.

దివ్యాంగులు అంటే దివ్యమైన అవయవాలు, దివ్య శక్తులు కలిగిన వారు

- ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, దివ్యాంగులతో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం, జనవరి 3 ప్రభాతవార్త బ్యూరో

దివ్యాంగులు అంటే దివ్యమైన అవయవాలు, దివ్య శక్తులు కలిగిన వారు అని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అనంతపురం పట్టణంలోని గీతా మందిరం ఫంక్షన్ హాల్స్ సక్షం ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనానికి ముఖ్య అతిథిగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విచ్చేశారు. ఆత్మీయ అతిథిగా ఐతా ఐడియా సీఈఓ మల్లికార్జున (న్యూఢిల్లీ) విచ్చేశారు. కార్యక్రమానికి జిల్లా అంతటి నుండి దాదాపుగా 500 మంది దివ్యాంగులు హాజరయ్యారు. సుంకు వేణుగోపాల్ సక్షమ్ జిల్లా అధ్యక్షులు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఎంపీ మాట్లాడుతూ.. దివ్యాంగుల కోసం నేను ఏమి చేయడానికైనా సిద్ధం ఎటువంటి సమస్యలున్నా నాకు ఎప్పుడైనా సరే ఫోన్ చేయండి అంటూ ఫోన్ నెంబర్ అందరికీ సభాముఖంగా ఇచ్చారు. ఎంపీ లాడ్స్ నిధుల నుండి దివ్యాంగుల కోసం పామిడిలో దివ్యాంగ భవన నిర్మాణం కోసం అనంతపురం దివ్యాంగ భవనాన్ని ఆధునికరించడం కోసం అందించడం జరిగిందని చెప్పారు. మల్లికార్జున ఐతా మాట్లాడుతూ.. దివ్యాంగులు ఒకరి సహాయం కోసం ఎదురు చూడవలసిన అవసరం లేదు దివ్యాంగులు తమకున్న శక్తి సామర్థ్యాలతో సంపదను సృష్టించాలి, ఉద్యోగితను సృష్టించాలి అంటూ అనేక ఉదాహరణలు దివ్యాంగుల ముందు ఉంచారు. సక్షమ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సంఘటనా మంత్రి కృష్ణమోహన్ మాట్లాడుతూ..దివ్యాంగులు అందరూ ఐకమత్యంగా ఉంటూ ఒకరికొకరు సహాయంగా ఉంటూ అద్భుతమైన ప్రగతిని సాధించవచ్చు అని సూచించారు. ముఖ్య అతిథి రాఘవేంద్ర మాట్లాడుతూ.. దివ్యాంగులు అసాధ్యమైన కార్యాలను సుసాధ్యం చేసిన చరిత్రను కలిగి ఉన్నారు. అంటూ అనేక ఉదాహరణలను చెబుతూ మీరు కూడా ఎటువంటి అసాధ్యమైన కార్యాలను అయినా సాధించగలుగుతారు అంటూ దివ్యాంగులందరినీ ప్రోత్సహించి ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో సక్షమ అనంతపురం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మహిళా ప్రముఖ్ సువర్ణ భాగ్యలక్ష్మి, జిల్లా కార్యకారిణి అందరూ పాల్గొన్నారు.

భూముల రక్షణ కోసమే ప్రభుత్వం రీ సర్వే ..

మన భూమి మన హక్కు..రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెదేపా నాయకులు దృశ్యం

కొత్త చెరువు జనవరి 3 ప్రభాతవార్త

రైతుల భూముల రక్షణ కోసమే ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే లో భాగంగా వారికి ఉన్న భూ హక్కులతో ప్రభుత్వ రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తోందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.కొత్త చెరువు మండలం లింగారెడ్డిపల్లి లో రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై మాట్లాడారు.రైతులు ఆస్తి విషయాల్లో ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రీ సర్వే చేయించి ఎవరి భూమి వారికే హక్కు కల్పిస్తుందని తెలిపారు.మన భూమి మన హక్కు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేస్తోందని తెలిపారు. ఎక్కడ చూసినా ఆస్తి సమస్యలే ఎక్కువు గా తమ దృష్టికి వస్తున్నాయని తెలిపారు. ఆస్తి తగాదాలు లేకుండా రెవిన్యూ అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. రెవిన్యూ కార్యాలయానికి విచ్చేసిన రైతులకు తక్షణం పరిష్కారం చూపాలని కోరారు. అనంతరం రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసీల్దార్ బాల ఆంజనేయులు కన్వీనర్ లు శ్రీనివాసులు రామకృష్ణ టిడిపి సీనియర్ నాయకులు సలక్క గారి శ్రీనివాసులు కాంట్రాక్టు లక్ష్మీనారాయణ రిటైర్డ్ ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్ బండ్ల పల్లి రాజు సింగిల్ విండో ప్రెసిడెంట్ హరిప్రసాద్, స్థానిక నాయకులు ,ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

పీవీకేకే ఐటీలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం

- విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

మాట్లాడుతున్న మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్ జె.సునీల్‌కుమార్, కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

అనంతపురం, జనవరి 3 ప్రభాతవార్త బ్యూరో

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జే.సునీల్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. జనవరి 1 నుండి జనవరి 30 వరకు జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డుభద్రతపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత అనేది వ్యక్తిగత అంశం కాదని, సమాజం మొత్తం బాధ్యతగా భావించాల్సిన అంశమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత చిన్న వయస్సులోనే సరైన అలవాట్లు అలవర్చుకుంటే భవిష్యత్‌లో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. పీవీకేకే ఐటి మెకానికల్ ఇంజినీరింగ్‌విద్యార్థులు తమ ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా రూపొందించిన కారును మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు సౌకర్యంతో పాటు భద్రతా ప్రమాణాలును సమన్వయం చేస్తూ ఈ కారును రూపకల్పన చేసిన విధానాన్ని మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ బలసుబ్రహ్మణ్యం వివరించారు. ఈ సందర్భంగా జే.సునీల్ కుమార్ ఆ కారులో ప్రయాణం కూడా చేసి, విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను, ఆలోచనా విధానాన్ని అభినందించారు. ఇలాంటి ప్రాజెక్టులు విద్యార్థుల్లో ఇన్నోవేషన్, ప్రాక్టికల్ నాలెడ్జ్, రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల మెకానికల్ విభాగాధిపతి డా. బాల సుబ్రహ్మణ్యం, ప్రాంగణ నియామక అధికారి డా.భాను కిరణ్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ మరియు ప్రిన్సిపాల్ డా.బండిరమేష్ బాబు రోడ్డు భద్రతపై ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించారు.

మాజీ సైనికుల సంక్షేమానికి కట్టు బడి ఉన్నాం

- ఇసిహెచ్ఎస్ పాలి క్లీనిక్ ప్రారంభ కార్యక్రమంలో మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా

ఇసిహెచ్ఎస్ ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మేజర